క్లుప్తంగా

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న డీఎస్పీ



పెద్దమ్మతల్లి సన్నిధిలో డీఎస్పీ

పాల్వంచరూరల్: మండల పరిధిలోని పెద్దమ్మ తల్లి అమ్మవారిని ఇటీవల పాల్వంచ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు డీఎస్పీకి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి శేషావస్త్రప్రసాదాలను అందజేశారు.

ఆర్థిక సాయం



చంద్రశేఖర్‌ను పరామర్శిస్తున్న గిరిబాబు

జూలూరుపాడు: గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు చంద్రశేఖర్‌కు బీఆర్ఎస్ జిల్లా నాయకులు లకావత్ గిరిబాబు, యల్లంకి సత్యనారాయణలు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చంద్రశేఖర్‌ను శనివారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లకావత్ గిరిబాబు పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం చంద్రశేఖర్‌కు గిరిబాబు ఆర్థిక సాయాన్ని అందజేశారు. గిరిబాబు వెంట జర్నలిస్టు మోదుగు ప్రభాకర్ ఉన్నారు.

చీరలు పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

టేకులపల్లి: టేకులపల్లి మండలం కొప్పురాయి గ్రామంలో శనివారం చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ సంవత్సరం కార్యక్రమంలో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన పీఆర్‌టీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దేవవరపు వెంకటేశ్వర్లు, సుజాత దంపతులు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి మిట్టపల్లి బలరాముడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వార్డుల్లో పర్యటించనున్న ఎమ్మెల్యే

ఇల్లెందు: ఇల్లెందు మున్సిపాలిటీకి ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎస్‌డీఎఫ్ నిధులు రూ.25 కోట్లు, కేటీఆర్ విడుదల చేసిన టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.14.76 కోట్లతో 24 వార్డుల్లో చేపట్టనున్న పనుల ఎంపికకు రెండు రోజుల పాటు వార్డులలో ఎమ్మెల్యే హరిప్రియ పర్యటించనున్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో వార్డుకు రూ. 50 లక్షలు కేటాయిస్తూ వార్డు కౌన్సిలర్‌లతో ఇటీవల సమావేశం నిర్వహించి ఏఏ పనులు చేపట్టనున్నారో ప్రతిపాదనలు అందజేయాలని కోరగా నేటి వరకు కొంత మంది కౌన్సిలర్లు తమకు ప్రతిపాదనలు అందజేయలేదని క్యాంపు ఆఫీస్ వర్గాలు తెలిపాయి. బీ ఫాం ఇచ్చి గెలిపించిన పార్టీ, వార్డు ప్రజలు 15 రోజులుగా ఎదురు చూస్తున్నారని ఈ తరుణంలో ప్రజల కోసం 19, 20 తేదీల్లో రెండు రోజుల పాటు వార్డుల్లో పర్యటించి వార్డులలో ప్రజల అవసరాలను లిస్టుల రూపంలో జాబితా తయారు చేయనున్నట్లు అందుకోసం పర్యటన ఖరారు చేసినట్లు క్యాంపు ఆఫీసు వర్గాలు పేర్కొన్నాయి.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని ఫ్రెండ్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. పట్టణ పరిధి 31వ వార్డు రైటర్‌బస్తీలోని నిరుపేద కుటుంబానికి బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం, వివిధ సేవలు కార్యక్రమాలు నిర్వహించడం, పేద వారిని ఆదుకోవడం వంటి నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యువకులు, ఆసక్తి ఉన్న వారు సేవ కార్యక్రమాలు, సామాజ సేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

శివోత్సవం..



ఇల్లెందు: అలంకరణలో స్వామివారు

- వైభవంగా మహాశివరాత్రి
- శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

ఓం నమః శివాయ.. శంభో శంకర అంటూ భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునుంచే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలు చోట్ల నిర్వహించిన జాతరలకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. కోలాటాలు ఆడుతూ నృత్యాలతో కోలాహలంగా జాతర వాతావరణం మారింది. పెద్ద సంఖ్యలో భక్తులు జాగారం, ఉపవాసం ఉన్నారు. రాత్రి శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంటౌన్: బస్టాండ్ సెంటర్‌లోని విశాలక్షీ సమేత విశ్వనాథ స్వామి ఆలయంలో పూజలు



ఆత్మలింగేశ్వరాలయంలో శివలీలా కల్యాణం..



ఇల్లెందు: హరిహర క్షేత్రంలో పూజలు



మార్కెట్ శివాలయంలో..





జూలూరుపాడు: భక్తులతో కిటకిటలాడుతున్న పాపకొల్లు శివాలయం



ఇల్లెందురూరల్: రేపల్లెవాడలో..



కొత్తగూడెంటౌన్: సింగరేణి కార్యాలయంలో..



108 శివలింగాలకు పాలాభిషేకం



ఇల్లెందు: కోటి లింగాలలో..



నంది వద్ద పూజలు



టేకులపల్లి: హోమగుండం పూజలు



కొప్పురాయిలో..



పాల్వంచ: శ్రీనివాస కాలనీ శివాలయం వద్ద..



సుజాతనగర్: పూజలు చేస్తున్న భక్తులు



కోలాటం ఆడుతున్న మహిళలు

సీఎంపీఎఫ్ ఖాతా వివరాలు అందజేయాలి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న సీఎంపీఎఫ్ ఖాతా వివరాలను వెంటనే పూర్తి వివరాలతో అందజేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కార్పొరేట్ కార్యాలయంలో సివిల్ జీఎం రమేష్‌బాబుకు వినతి పత్రం అందజేసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంట్రాక్ట్ కార్మికులు నెలంతా కష్టపడి పనిచేసిన క్రమంలో ప్రతీ నెల వారికి చెల్లించే వేతనాల నుండి క్రమం తప్పకుండా రికవరీ చేస్తున్న సీఎంపీఎఫ్‌ను ఎందుకు లెక్కలు చూపటం లేదని, సుమారు 3 ఏండ్లుగా వారి లెక్కలు చెప్పకపోవటంలో గల ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జీఎం సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు అందజేపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రీజియన్ అధ్యక్షుడు మొత్కురి మల్లిఖార్జున్‌రావు, కార్యదర్శి గౌని నాగేశ్వరావులు పాల్గొన్నారు.



సింగరేణి(కొత్తగూడెం): జీఎం రమేష్‌బాబుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కొత్త మండలాల సాధనకు పాదయాత్ర



మాట్లాడుతున్న ఆవునూరి మధు

ఇల్లెందురూరల్: కొమరారం, బోడు నూతన మండలాలు, ఇల్లెందు రెవెన్యూ డివిజన్ సాధన లక్ష్యంగా మార్చి 2 నుంచి 4 వరకు న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సామాజికంగా, భౌగోళికంగా అన్ని అర్హతలు ఉన్న కొమరారం, బోడు ప్రాంతాలను మండలాలుగా, ఇల్లెందు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, పొడుగు నర్సింహారావు, సారంగపాణి, పూనెం కోటయ్య, జోగ కృష్ణ, మోకాళ్ళ కృష్ణ, బానోత్ సంతు, వాంకుడోత్ శ్రీను, రాజు, విజయ్, పొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని హంగులతో ఠాణా సిద్ధం



సుజాతనగర్: సుజాతనగర్ మండల కేంద్రంలో ఆధునిక హంగులతో నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభానికి సిద్ధమైంది. సుమారు రూ.2 కోట్లలతో ఈ భవన నిర్మాణపనులకు డిసెంబర్‌లో 2020 లో శంకుస్థాపన చేశారు. మండలాల పునర్విభజనలో భాగంగా 2016లో సుజాతనగర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన భవనాన్ని ప్రస్తుతం పోలీస్‌స్టేషన్‌గా వినియోగిస్తున్నారు. కొత్త మండలాల్లో నూతన పోలీస్‌స్టేషన్లకు ప్రభుత్వం నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆ నిధులతో అత్యాధునికంగా భవనాన్ని నిర్మించారు. ఎస్సై, ఏఎస్సై, రైటర్, కంప్యూటర్ ఆపరేటర్‌తో పాటు, కోర్టు సిబ్బంది రికార్డులు భద్రపరుచుకునేందుకు వీలుగా గదులను ఏర్పాటు చేశారు. ఈ భవనం త్వరలో అందుబాటులోకి రానుంది.

పోడు సర్వే 'పంచాయితీ'

- సంతకం పెట్టక నిలిచిపోయిన రికార్డులు

పాల్వంచరూరల్: ఒక వైపు పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు కలెక్టర్ సిద్ధ చేస్తున్న తరుణంలో ఆరునెలల క్రితం పోడు భూముల సర్వే నిర్వహించినా నేటికి రికార్డులపై ఎఫ్ఆర్‌సీ కమిటీ చైర్మన్ సంతకాలు పెట్టకపోవడంతో సర్వే రికార్డు సంబంధిత అధికారులకు చేరవేయడంలో జాప్యం జరిగింది. దీంతో పోడు సాగుదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మండలపరిధి నాగారం పంచాయతీలో ఆరునెలల క్రితం 118 మంది పోడుభూముల పట్టాలకు దరఖాస్తులు చేసుకోగా ఎఫ్ఆర్‌సీ కమిటీ ఆధ్వర్యంలో అధికారులు పోడు భూములకు సంబంధించిన సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం గ్రామసభలు నిర్వహించి అందులో 51మంది రైతులు పోడు సాగుచేసుకున్నట్లు గుర్తించారు. సర్వే చేసిన రికార్డులపై ఎఫ్ఆర్‌సీ చైర్మన్ కమిటీ సభ్యులు సంతకాలు చేస్తే ఆ రికార్డులను మండల స్థాయి కమిటీ అధికారులకు సమర్పించాల్సి ఉంది. రికార్డులపై ఎఫ్ఆర్‌సీ చైర్మన్ సంతకం పెట్టడానికి నిరాకరించడంతో పోడుహక్కుల పట్టాలకోసం దరఖాస్తులు చేసుకున్న రైతులు ఐటీడీఏ పీఓ, ఉన్నతాధికారులకు కలిసి సమస్యను విన్నవించుకున్న సమస్య పరిష్కారం కాలేదు. దీంతో పోడు పట్టాలకోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సర్పంచ్‌కు, ఎఫ్ఆర్‌సీ చైర్మన్‌కు మధ్య ఉన్న అంతర్గత వివాదం కారణంగా సమస్య కిరికిరిగా మారిందని పోడుసాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం..

మండలంలోని 36 గ్రామపంచాయతీలో ఆరు నెలల క్రితం జరిగిన పోడుభూములకు సంబంధించిన సర్వే పూర్తిచేసి రికార్డులను కూడ కలెక్టరేట్‌లో అప్పగించడం జరిగింది. నాగారం పంచాయతీకి సంబంధించి పోడు భూముల సర్వే రికార్డుపై ఎఫ్ఆర్‌సీ కమిటీ చైర్మన్ సంతకం పెట్టడంలేదు. ఇందుకు సంబంధించిన రికార్డులను కార్యదర్శి శుక్రవారం కార్యాలయంలో అప్పగించారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లి కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

– జి.రవీంద్రప్రసాద్, ఎంపీడీఓ

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



విజేత జట్టు సంబురాలు

టేకులపల్లి: ఈనెల 11న తావుర్యాతండాలో స్థానిక పెద్దలు, యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు ఉమ్మడి పంచాయతీల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. మొత్తం 22 జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కొత్తతండా–టీటీ వారియర్స్ పోటీపడి కొత్తతండా మొదటి బహుమతి, టీటీ వారియర్స్ ద్వితీయ బహుమతి సాధించాయి. మొదటి బహుమతిగా రూ.10వేల సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ వితరణ చేయగా, ద్వితీయ బహుమతి రూ.5వేలు స్థానిక సర్పంచ్ తేజావత్ రమేష్ నాయక్ అందజేయగా సేవాలాల్ సేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలోతు శివ నాయక్, సర్పంచ్ తేజావత్ రమేష్ నాయక్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్సూర్, రమేస్, రాముడు, ప్రసాద్, బాబు, సుధాకర్, గోపి, శంకర్, సంజీవ, నరేష్, దేవా, బాలు, బాబ్లీ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు గాలికి..!

- బెల్టుషాపులకు యథేచ్ఛగా మద్యం సరఫరా

టేకులపల్లి: టేకులపల్లి మండల కేంద్రంలో నాలుగు మద్యం షాపులు ఉన్నాయి. ఒకటే గోదాం ఉంది. గోదాం నుంచి వైన్ షాపులకు మాత్రమే మద్యం సరఫరా జరగాలి.. వైన్‌షాపుల నుంచి కేవలం కస్టమర్లకు మాత్రమే మద్యం విక్రయించాలి.. అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండాలి.. ఎంఆర్‌పీ ధరకే విక్రయించాలి.. వాస్తవానికి ఇవీ నిబంధనలు. కానీ టేకులపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరుగుతున్నాయి. గోదాం, వైన్‌షాపుల నుంచి మద్యం బాక్సులు ప్రతీ రోజూ ఆటోల్లో, ట్రాలీలు, ద్విచక్ర వాహనాలపై మండలంలోని 36 పంచాయతీలకు విపరీతంగా సరఫరా జరుగుతోంది. వైన్ షాపుల్లో అన్ని బ్రాండ్లు ఉంచడం లేదని, బెల్టుషాపులకు తరలిస్తున్నారని, ప్రతీ బ్రాండ్‌పై ఎంఆర్‌పీ కంటే రూ.10 నుంచి రూ.20, రూ.30లు వరకు అదనంగా వసూలు చేస్తున్నారని, సమయ పాలన కూడా పాటించడం లేదనే ఆరోపణలు కోకొల్లలు.



వైన్ షాపుల నుంచి మారుమూల గ్రామాలకు ఆటోలో మద్యం సరఫరా అవుతున్న దృశ్యం

ఇల్లెందు పట్టణం, మండలంలో అధిక రేట్లపై ఎడాపెడా దాడులు నిర్వహిస్తున్న ఆబ్కారి శాఖ అధికారులు టేకులపల్లిలో ఎందుకు చేయడం లేదో ఆ దేవుడికే తెలియాలి. ఈ విషయమై ఇల్లెందు ఎక్సైజ్ శాఖ సీఐ రాజశేఖర్ వివరణ కోరగా టేకులపల్లిలో బెల్టుషాపులకు మద్యం సరఫరా, అధిక రేట్లకు విక్రయాలకు సంబంధించిన తమకు ఎలాంటి సమాచారం లేదని సమాధానం ఇచ్చారు.

అటెన్షన్ ప్లీజ్



జర.. మురుగు తొలగించరూ..!



కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లోని మంచినీటి ట్యాంకు వద్ద మురుగు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ట్యాంకు పక్కన ఉన్న డ్రైనేజీలో చెత్తా చెదారంతో పాటు వాడిన నీరు నిల్వ ఉంటోంది. దాన్ని తొలగించకపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. మంచినీటి ట్యాంకు చుట్టూ మురుగు ఉండటం వల్ల ప్రయాణికులు నీరు త్రాగేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగును తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- చుంచుపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి : బాణాల వెంకటేశ్వరరావు, డీఎం, కొత్తగూడెం
సెల్ నంబర్ :9959225959

అటవీ సంరక్షణ నియమాలను రద్దుచేయాలి

పాల్వంచరూరల్: నూతన అటవీ సంరక్షణ నియమాలను వెంటనే ఉపసంహరించుకోవాలని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మల్లారం, మందేరకలపాడు, ఉల్వనూరు, కొత్తూరు గ్రామాల్లో శనివారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. కార్పొరేటర్లకు అడవులను దారాదత్తం చేసే అటవీ హక్కులను నిర్వీర్యం చేసే నూతన అటవీ సంరక్షణ నియమాలను ఉపసంహరించుకోవాలన్నారు. 20న హైద్రాబాద్‌లో జరిగే మహాధర్నాకు పోడుసాగుదారులు తరలివచ్చి విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల మల్లయ్య, గణేష్, సురేష్, అజయ్,కృష్ణలు పాల్గొన్నారు.



పాల్వంచరూరల్: మాట్లాడుతున్న వీరమల్లఉమ

ప్రతీ ఆదివాసీకి పోడు పట్టాలు మంజూరు చేయాలి

ఇల్లెందురూరల్: అటవీ హక్కుల చట్టానికి లోబడి దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఆదివాసీకి పోడు పట్టాలు మంజూరు చేయాలని న్యూడెమోక్రసీ (చంద్రన్నవర్గం) మండల కార్యదర్శి మోకాళ్ల రమేష్ డిమాండ్ చేశారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో శనివారం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసం సీఎం కేసీఆర్ పోడు పట్టాలను మరోసారి తెరమీదకు తెచ్చారని ఆరోపించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టానికి తెచ్చిన 2022 సవరణలను వ్యతిరేకిస్తూ వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. పోడుభూముల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహిస్తున్న చలోరాజ్‌భవన్ కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, కిన్నెర రాజయ్య, కిన్నెర గోపాల్, లింబా, పూనెం సమ్మయ్య, యదల్లపల్లి ధర్మయ్య, ముత్తయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.



ఇల్లెందురూరల్: మాట్లాడుతున్న రమేష్